సీఐ వాసునాయుడుని కలిసిన దళిత నాయకులు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చింత వాసు నాయుడు ను మంగళవారం దళిత నాయకులు భాగం గోపాలరావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసారు. చింత వాసు నాయుడు గతంలో భీమిలి పోలీస్స్టేషన్లో ఎస్సైగా పని చేశారు. ఈ మేరకు అనందపురం సీఐగా వచ్చిన వాసునాయుడును దళిత సంఘం నాయకులు బాగం గోపాలరావు, భాగం లక్ష్మి, సియాద్రి రాంబాబు, యాగాటి రామారావు తదితరులు కలిసి పుష్పగుచ్చం అందించి ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా అనంతపద్మనాభ స్వామి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో కొలువై ఉన్నటు వంటి శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి జయంతి వేడుకలు మంగళవారం నాడు కన్నులు పండుగగా, ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా భాద్రపద శుద్ధ చతుర్దశి రోజున ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తారు. స్వామివారి జయంతి రోజున విశేష పూజలు మరియు వ్రతాలు అర్చనలు చేయించుకుని భక్తులు తమ కోరికలు నెరవేరతాయని ఉద్దేశంతో చుట్టుపక్కల గ్రామాల మండలాల నుంచే కాక చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా భక్తులు చాలామంది వచ్చి ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు .స్థానిక కుంతీ మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలోని బేడ మండపం కింద ఉత్సవ విగ్రహాలను పెట్టి భక్తులచే అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని వేద పండితులు సాంప్రదాయ బద్ధంగా చేయించారు. ఉత్సవ విగ్రహాలతో ఆలయ ప్రదక్షణ చేయించారు. అనంతరం కొండపై స్వయంభుగా కొలువైయున్న శ్రీ అనంతపద్మనాభ స్వామికి పంచామృత అభిషేకాలు చేయించారు. స్వామివారి దర్శనానికి ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు ఆలయ ఈవో నానాజీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అనంత పద్మనాభుని ఆయనకు ఆలయ వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నంతని గిరి పైన పునర్నిర్మాణంలో ఉన్న అనంతుని ఆలయాన్ని దీపోత్సవం నాటికి పూర్తి చేస్తామని ఆయన తాను కూడా స్వయంగా అనంతుని గిరి పైకి వెళ్లి పరిశీలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కే దామోదర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కే రమణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కే నగేష్ కుమార్, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యులు కే లక్ష్మి, ఎర్రినాయుడు, రామసింగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ రాంబాబు, భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

ఆంధ్ర క్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు

భారత మాజీ క్రికెటర్ రాబిన్ సింగ్‌తో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు చర్చలు

విశాలాంధ్ర - పిఎంపాలెం : ఆంధ్ర క్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు పడింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యువ క్రికెటర్లు, మహిళా క్రికెటర్లను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై భారత మాజీ క్రికెటర్ రాబిన్ సింగ్‌తో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీష్ బాబు చర్చించారు. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మంగళవారం ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌తో పాటు అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రాబిన్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రలో రాబోయే రోజుల్లో క్రికెట్ అభివృద్ధిపై ప్రధానంగా మాట్లాడారు. క్రికెట్ అభివృద్ధికి సంబంధించి రాబిన్ సింగ్‌తో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు చర్చించటం పట్ల సీనియర్ క్రికెటర్లు హర్షం వ్యక్తం చేశారు.

ఇంచార్జ్ ఈఓగా సుజాత

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఇంచార్జ్ ఈఓగా దిని సుజాతను నియమిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మొన్న 14వ తేదీ వరకు ఈఓ గా భాధ్యతలు నిర్వహించిన ఎస్ శ్రీనివాసమూర్తి ఛార్జ్‌ను ఏఈఓ రాజేంద్ర కుమార్ ఇతర అధికారుల సమక్షంలో దిని సుజాతకు అప్పజెప్పారు.

జాయింట్ కమిషనర్‌గా కె.రమేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - విశాఖ : వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్‌గా కె.రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన అదనపు కమిషనర్‌గా విశాఖ జిల్లాలో పని చేశారు. జాయింట్ కమిషనర్‌గా పని చేసిన బి.రవీంద్ర పురపాలక శాఖ విశాఖ ఆర్డీడీగా బదిలీ అయ్యారు.

రూ 20.06 కోట్లలతో జీవీఎంసీ అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జీవీఎంసీ స్థాయి సంఘం సుమారు రూ.20.06 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం స్థాయి సంఘం సమావేశ మందిరంలో సెప్టెంబర్ 13న జరిగిన స్థాయి సంఘం సమావేశం కొనసాగింపులో భాగంగా మంగళవారం స్థాయి సంఘ సభ్యులు గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా, వాటిని సభ్యులు చర్చించగా 224 అంశాలను ఆమోదించారని, మిగిలిన అంశాలు వివిధ కారణాల వలన వాయిదా వేయడమైనదని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.13.89 కోట్లు, ప్రజా ఆరోగ్య విభాగానికి రూ.6.17 కోట్ల రూపాయలతో, పలు విభాగాల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సహాయక వైద్యాధికారులు డాక్టర్ అప్పలనాయుడు, కృష్ణరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అధికారుల వేధింపులు తగదు : ఎన్ఎంయుఏ నేతలు ధ్వజం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మద్దిలపాలెం ఆర్టీసీ డిపో లో ముగ్గురు మహిళా అధికారులు మహిళా కండక్టర్లను వేధిస్తున్నారు అని ఎన్.ఎం.యు నేతలు ధ్వజమెత్తారు. వాల్తేరు డిపో లో సస్పెండ్ అయిన కండక్టర్ రామారావు కి సంఘీభావంగా మద్దిలపాలెం డిపో దగ్గర మంగళ వారం గేటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డిఎం అరుణ కుమారి, అసిస్టెంట్ మేనేజర్ మాధురి, ఎవిటి అశ్విని మహిళలు అయ్యి వుండి మహిళా సిబ్బందిని కక్ష సాధింపు చర్యలతో ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. మహిళా కండక్టర్లు డిస్పెన్సర్ వద్ద వాష్ రూం లేక దూరంగా వున్న సులబ్ కాంప్లెక్సు వెళితే జరిమానా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. డిపో జోనల్ కార్యదర్శి సెక్రెటరీ సీ.హెచ్. ఈశ్వర రావు మాట్లాడుతూ వాల్తేరు డిపో మేనేజర్ సుధాకర్ మొండి వైఖరి వీడనాడాలి అని కోరారు. కండక్టర్ రామారావు మీద సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి అని కోరారు. అన్ని డిపోల్లో గ్యారేజ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి అని కోరారు. మద్దిలపాలెం డిపో అధ్యక్షుడు ఎం.ఈశ్వర రావు మాట్లాడుతూ, వాల్తేరు డిపో లో సస్పెండ్ అయిన కండక్టర్ రామారావు కనసంఘీభావంగా ధర్నాలునిర్వహించాము అన్నారు. బుధవారం కూడా ఈ నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. డిపో కార్యదర్శి చిన్నారావు మాట్లాడుతూ, పాత విధానంలో వైద్యం కొనసాగించాలి అని కోరారు. కార్మికుల మీద దాడులు ఖండించాలి అని కోరారు. మద్దిలపాలెం డిపోలో యాజమాన్యం కే ఎం పి ఎల్, ఎర్నింగ్స్ వంటి వాటి కోసం వే దింపులకు పాల్పడుతోంది అన్నారు. సిబ్బంది మీడియాతో మాట్లాడితే చార్జ్ మెమోలు ఇవ్వడం అన్యాయం. చార్జ్ విధానంలో ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. ఎన్ ఎం యు ఏ డివిజన్ కార్యదర్శి ఏ.కే శివాజీ మాట్లాడుతూ, వాల్తేరు డిపోలో గత 12 రోజులుగా రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. ఏడీఎం ల మీద పని వత్తిడి తగ్గించాలి అని కోరారు. ఆగస్టు 7 తేదీన కండక్టర్ రామారావు సస్పెన్షన్ లిఫ్ట్ చేసి సింహాచలం డిప్యుటేషన్ వేశారు అని గుర్తు చేశారు. సదరు కండక్టర్ ఏడీసి డ్యూటీ చేసినపుడు 420 రూపాయలు పొరపాటున జమ చేయలేదు అని మర్నాడు జమ చేసారు అన్న నెపంతో సస్పెండ్ చేయడం అన్యాయం అన్నారు. ఇది కేవలం కక్ష సాధింపు చర్యలు మాత్రమే అన్నారు. అన్ని డిపోల్లో అధికారులు వేధిం పులకు పాల్పడుతున్నారు. మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతుంటే జరిమానాలు విధించడం అన్యాయం అన్నారు. రీజనల్ సెక్రెటరీ నీలకంఠం, మాట్లాడుతూ, డిపోలో ముగ్గురు మహిళా అధికారులు ఉన్నా సరే మహిళా కండక్టర్లకు ఇబ్బందులు అర్ధం చేసుకోకుండా జరిమానాలు వేయడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎంయుఏ నాయకులు బంగారయ్య, ఈశ్వరరావు, సి. హెచ్.ఎస్.రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి పెరియార్ ఇవి రామసామి

విశాలాంధ్ర - విశాఖ : నూతన యుగప్రవక్త, ఆగ్నేయాసియా దేశాల సోక్రటీస్, సంఘ సంస్కరణ ఉద్యమానికి తండ్రి, అజ్ఞానానికి, మూఢ నమ్మకాలకి, అగ్రహిత సాంప్రదాయాలకి, నీచమైన ఆచారాలకు బద్ధ శత్రువుగా పేరొందిన పెరియార్ ఇవి రామసామి దేశంలో 90 శాతానికి పైగా ఉన్న అణగారిన, వెనుకబడిన కులాల అభ్యున్నతికై జీవితాంతం కృషి చేశారని వక్తలు కొనియాడారు. పెరియార్ ఇవి రామసామి 146వ జయంతి కార్యక్రమం బీచ్ రోడ్‌లో ఆయన విగ్రహం వద్ద భారత నాస్తిక సమాజం, పెరియార్ ఆశయ సాధన సంఘం, జె.ఠవి, సునీతు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ నాయకులు టి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ మహిళల స్వేచ్ఛ పట్ల పెరియార్ అభిప్రాయాలు విప్లవాత్మకమైనవని అన్నారు. మనం స్వేచ్ఛగా ఉండాలంటే స్త్రీలకు సమాన స్వేచ్ఛ ఇవ్వాలని అభిలషించారని అన్నారు. పీడిత కుల ప్రజలకు, సాంఘిక, ఆర్థిక, రాజకీయ అణచివేతల నుంచి విముక్తికై పెరియార్ సాగించిన ఉద్యమం విలక్షణమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ఏఐటియూసీ అచ్యుత రావు, న్యాయవాది సురేష్, భారత నాస్తిక సమాజం నాయకులు వై సూకరాజు, రాంప్రభు, విజ్ఞానంద్, సివిల్ క్షేత్రపాల్, ఎన్.నాగభూషణం, సి.హెచ్ కాసుబాబు, టిఎన్ సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

రాంబాబును పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - విశాఖ : అస్వస్థత కారణంగా విశాఖ ఎస్.ఆర్.ఈ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబును మంగళవారం సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యుడు పి.చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుతరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పారు.

మోదీ నాయకత్వంలో భారత్ మరింత పురోభివృద్ధి సాధిస్తుంది

విశాలాంధ్ర - సాగరనగర్ : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మరింత పురోభి వృద్ధి సాధిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మోదీ పుట్టినరోజు సంద ర్భంగా సాగర్ నగర్ బీచ్‌లో జీవిఎంసి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఒక ఉద్యమంలా సాగుతున్న మోదీ స్వచ్ఛ భారత్ ఆలోచనను ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. మోదీ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రాచుర్యం లభించిందన్నారు. స్వచ్ఛ భారత్ వంటి పలుబృహత్ కార్యక్రమాల మొక్కుబడిగా కాకుండా నిరంతరం జరగాలని చెప్పారు. విశాఖ - భోగాపురం మధ్యన్నున్న 45 కిలోమీటర్లు బీచ్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. బీచ్ లో ఎంటర్‌టైన్మెంట్ జోన్లు, చిల్డ్రన్ ప్లే ఏరియాలు, ఈటర్స్ జోన్స్ తదితరాలను తొందర్లోనే కార్యరూపంలోకి తీసుకు రానున్నామని వివరించారు. విజయవాడ వరదల్లో 11 రోజుల పాటు ప్రతికూల పరిస్థితుల్లో పని చేసిన 250 మంది జీవిఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది నిజమైన హీరోలుగా అభివర్ణించారు. వారందరినీ గంటా శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం బీచ్ లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జీవిఎంసీ జోనల్ కమిషనర్ శైలజా వల్లి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, శాఖరి శ్రీనివాసరావు, నొడగల అప్పారావు, గాదు చిన్ని కుమారి, చెట్టిపల్లి గోపి, గాదు అప్పలనాయుడు, వై.జీవన్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, గంటా నూకరాజు, బి.ఆర్.బి. నాయుడు, చందక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణే లక్ష్యం : స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : నులి పురుగులు నివారణకోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె. స్టాలిన్. మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధి లోని చిన గంట్యాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నులి పురుగుల నివారణ కార్యక్రమానికి స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల నివారణకు సంబంధించిన ఆల్బెండజోల్ అనే మాత్రలను వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నులి పురుగుల నివారణ చర్యలు చేపడితే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డా. నాగ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ ,విద్యార్థులు నులి పురుగుల నివారణ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది నులి పురుగుల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని శైలజ, ఏ.ఎన్.ఎం రేణుక, వార్డు సీపీఐ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు అప్పారి విష్ణు మూర్తి, జి.ఆనంద్ పాల్గొన్నారు.

సేనాపతి శంకర్రావుకు రెవెన్యూ శాఖ నోటీసులు

సీపీఐ నాయకుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక టిడిపి నేత, జీవిఎంసీ 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత భర్త శంకర్రావుకు రెవెన్యూ శాఖాధికారులు ఎట్టకేలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. చినముషిడివాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 113లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కట్టడాలు చేపట్టిన శంకర్రావు ఆక్రమాలపై సీపీఐ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ఆ శాఖ కార్యదర్శికి ఫిర్యాదులు చేసారు. అలాగే రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిపై స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం శంకర్రావు కబుంబానికి నోటీసులు జారీ చేసి, ప్రభుత్వభూమిని ఖాళీ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. కాగా ఈ నోటీసులను తీసుకునేందుకు శంకర్రావు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో రెవెన్యూ అధికారులు పోస్టు ద్వారా ఆయనకు నోటీసులు పంపించారు. ఇదిలావుండగా ఆ భూమిలో శరవేగంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న శంకర్రావు అధికారయంత్రాంగానికి సవాల్ విసురుతున్నారు. ఇంత జరుగుతున్న జీవిఎంసీ అధికారులు అటువైపు కన్నెత్తిచూడా చూడకపోవడం గమనార్హం.

జిల్లాలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి పర్యటన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ విశాఖపట్టణం జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. 18వ తేదీ బుధవారం, 19వ తేదీ గురువారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ సంస్థల్లో జరిగే అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. రిజర్వేషన్ అమలు, ఉద్యోగుల సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ బుధవారం తెల్లవారు ఝామున నగరానికి చేరుకుంటారు. తొలి రోజు 18వ తేదీ ఉదయం 10.00 గంటలకు స్టీల్ ప్లాంటులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 11.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో రిజర్వేషన్ అమలు ప్రక్రియ, ఇతర ఇతర అంశాలపై సమీక్షించే నిమిత్తం సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు పోర్టులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 3.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో సమావేశం కానున్నారు. రెండో రోజు 19వ తేదీ ఉదయం 10.00 గంటలకు హిందుస్తాన్ షిప్‌యార్డులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 11.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షిస్తారు. అలాగే మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు తెలిపారు.

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా పేరుగాంచిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీటింగ్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. విశ్వకర్మ జీవిత విశేషాలను వివరించారు. ఆయన గురించి, ఆయన జీవిత విశేషాల గురించి అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంద న్నారు. విశ్వాన్ని సృష్టించిన ఇంజనీర్ గా విశ్వకర్మకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. సృష్టి క్రమాన్ని, విశ్వకర్మ తత్వాన్ని అందరూ అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, ఏపీ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

మధురవాడ : జీవీఎంసీ ఐదోవార్డు కొమ్మాది దరి కొలువైన శ్రీ శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా యజ్ఞ, పూజ మహోత్సవంలు సిద్ధాంతి లొక్కొజు ఓంకార్ ఆచార్య ఆధ్వర్యంలో మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంఘం సహకారంతో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆచార్య సిద్ధాంతి...స్వామి వారికి సహస్ర నామార్చన, మహానివేదన, మహ మంత్రపుష్పముతో విశ్వకర్మ మహా యజ్ఞం, హోమం పూర్ణాహుతి, మహాశాంతిచూడాలతో యజ్ఞాన్ని భక్తులు రంజకంగా, కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విశాఖ ఎంపీ భరత్ చేతుల మీదుగా మహ అన్నసమారాధన నిర్వహించారు. ఈ వేడుకలకు మధురవాడ, కొమ్మాది, మారికవలస గ్రామ ప్రజలు, భక్తులు తండోప తండాలుగా హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా, యం. పి. మతుకుమల్లి భరత్ విశ్వకర్మసంఘం కార్మికులకు బీమా ప్రమాద, జీవిత బీమా కల్పిస్తామని హామీయిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,విశాఖ ఎంపీ మతుకుమిల్లి భరత్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామిని దర్శించుకున్నారు. అలాగే భీమిలి జనసేన నాయకుడు సందీప్ పంచకర్ల, భీమిలి టిడిపి నాయకుడు కోరాడ రాజబాబు, 5, 7,8 13,38 కార్పొరేటర్లు హేమలత, పిళ్ళా మంగమ్మ, లొడగల అప్పారావు తరపున లొడగల రామ్మోహన్ రావు, కెల్లా సునీత,గోడి విజయలక్ష్మి, టిడిపి ఇన్చార్జి బిక్కాల విజయబాబు, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ గోడి నరసింహాచారి, టిడిపి నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిళ్లా వెంకట్రావు నాగోతి సత్యనారాయణ, పిళ్లా నరసింహారావు, జనసేన నాయకులు దేవర శివ, నాగోతి నరసింహ నాయుడు, టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీను, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు సందర్భంగాని ఈ కార్యక్రమాన్ని విశ్వకర్మ భగవాన్ సేవాసంఘం విశాఖ జిల్లా కార్యదర్శి గిరిజాల పార్వతీశం, స్టీరింగ్ కమిటీ సభ్యులైన కురుమోజు గోవిందరావు, శ్రీమంతుల వీరాచారి, గోలి సతీష్,మండా రమేష్, కొమ్మోజు చిన్ను, కొత్తల శ్రీనివాసరావు, సాంబార గౌరీ, కేశన కుర్తి కృష్ణరావు, రామోజీ, పాండురంగ, కేసనకుర్తి ప్రసాదరావు, కలిగొట్ల సత్యనారాయణ, రాయవరం అప్పల చారి, తాటాబత్తుల సత్తిబాబు,లంకలపల్లి కృష్ణ చారి, వేముల ఈశ్వరరావు, ఆవుపాటి శ్రీను దమ్ము రాజు, మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారులు పాల్గొన్నారు

పెదగంట్యాడ : ఈ రోజు పెద గంట్యాడ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుల లో వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో విశ్వకర్మ భగవాన్ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికు ముఖ్య అతిథిగా జి వి ఎం సి స్థాయి సంఘం సభ్యులు మరియు 75వ వార్ కార్పొరేటర్ శ్రీమతి %c% శ్రీ పులి లక్ష్మి బాయి రమణారెడ్డి ఉత్తర రాష్ట్రాల జ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు శ్రీ మహేశ్వర రెడ్డి వై శ్రీ గొందెసి అప్పల రెడ్డి వై ఎస్ ఆర్ సి పి నాయకు ని పి ఐ పార్టీ నాయకులు యెల్లేటి శ్రీనివాస రావు హెచ్ ఎం ఎస్ అధ్యక్షులు శ్రీ దొమ్మేటి అప్పారావు ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ గొందెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వేదాలలో విశ్వ కర్మ సుసర్ల జీవాలకు ఆహార ప్రదాత గా సర్వ దిక్కుల పరికించే అమిత శక్తి కలిగిన వారు కనుకనే ఋగ్వేదం లో ఆయనను భగవంతునిగా కీర్తించబడినారు.మహాభారతం విశ్వ కర్మ ను వేయి కళలకు అధినేతగా నట్లు వేదాలలో నాలుగు యుగాలలో అనగా సత్యయుగంలో దేవతల నివాసం స్వర్గ లోక ము త్రేతాయుగంలో సువర్ణ లంకను మహా శివుని నివాసం ద్వాపర యుగంలో ద్వారకా నగరాన్ని మరియు కలియుగంలో హస్తినాపురం, ఇంద్ర ప్రస్థాన్ని నిర్మాణ సృష్టి కర్త బ్రహ్మ మానస పుత్రుడు విశ్వ కర్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దుర్తి శ్రీరామ మూర్తి ద్వారపూడి గురునాథ్ రావు ముద్దుర్తి అప్పల రాజు కణితి అప్పల రాజు ముద్దుర్తి సాంబ శివ రావు గొర్ల సూరి బాబు పిట్ల కుంభారావు పుట్టా కృష్ణ సమ్మెప్పారావు వంశీ కొమ్మోజి మహేష్ పొదుగు ప్రసాద రావు ముద్దుర్తి రామ కృష్ణ ప్రసాద్ వై. ప్రసాద్ ఎం. నరేష్ ఎం. రాము కె. హరి ద్వారపూడి సత్యం చెల్లూరి ఈశ్వర రావు కాసూరి నరేష్ తదితర్లు పాల్గొని మాట్లాడారు.

బాల నటుడు అరుణ్ దేవ్‌కు అభినందనలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఒకవైపు విద్యాభ్యాసం చేస్తూనే సినిమాలో నటించడం తనకు నటన పట్ల ఉన్న తపన తెలుస్తుందని భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పాత్రలలో నటించి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా కళా సేవ పీఠం వ్యవస్థాపకులు నందవరపు సోములు, సంఘ సభ్యులు వారి గృహా నికి వెళ్లి అరుణ్ దేవ్ ను అభినందించారు. గోపాలపట్నం సమీపంలో నాయుడు తోట, రవి నగర్‌లో నివాసముంటున్న అరుణ్ దేవ్ స్థానిక భాష్యం స్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్నాడు. అక్కడే వారి తల్లిదండ్రులు నివాసం ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, నందవరపు సోములు, పీఠం అధ్యక్షులు గోరకల రామదాసు, మాజీ అధ్యక్షులు చందు సుబ్బారావు, మాజీ గౌరవ అధ్యక్షులు టి.రామారావు, మాజీ ఉపాధ్యక్షులు కొంతం నూక రాజేశ్వరరావు, బి.రామచంద్రరావు మొదలగువారు పాల్గొన్నారు.

తెలుగు శక్తి ఆధ్వర్యంలో టిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : తనకు ఎన్నో విషయాలలో స్ఫూర్తి ప్రదాత టి.సుబ్బ రామిరెడ్డి అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.టి.సుబ్బరామిరెడ్డి 81వ జన్మదినం సందర్భంగా మంగళవారం బి.వి.రామ్ కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పుట్టినరోజులు జరుపు కోవాలని, పూర్తి ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న టిఎస్ఆర్ సేవా గుణాన్ని కొనియాడారు. విశాఖ వాసులకు సుబ్బరామిరెడ్డి కళా పీఠం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి తాగునీటి కష్టాలు తీర్చడంలో తన వంతు పాత్ర పోషించారు. మొబైల్ క్లినిక్ ఏర్పాటు చేసి ఏర్పాటు ప్రజల అనారోగ్య సమస్యలు తీర్చడంలో ముందున్నారన్నారు. సినీ రంగం, క్రీడారంగం ఇలా ఏ రంగం తీసుకున్నా సుబ్బరామిరెడ్డి పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. మరోవైపు మహాశివరాత్రి సందర్భంగా విశాఖ సాగర తీరంలో మహా శివలింగం ఏర్పాటు చేసి భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించడంలో ఆయనకు ఆయనే సాటి అని బి.వి.రామ్ అభివర్ణించారు. టిఎస్ఆర్ జన్మదిన వేడుకల్లో డి.చంద్రశేఖర్ నాయుడు, టి.వసంత్ కుమార్, వి.సురేష్, పుట్ల శ్రీనివాస్ యాదవ్, బండి రాఘవరావు, ఎం.చంద్రశేఖర్, డి.రాజా నాయుడు అధిక సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

ఆర్చిడ్ ఏఎంఎస్ విభాగం ప్రారంభం

విశాలాంధ్ర- విశాఖపట్నం : ఆర్అండ్డి మార్కెటింగ్‌లో నైపుణ్యం కలిగిన ఔషధ విలువ చైన్ చెన్నైకి చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ, ఆర్చిడ్ ఫార్మా భారతదేశంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ యొక్క క్లిష్టమైన సవాలును పరిష్కరించడంలో సహాయం చేయడంపై దృష్టి సారించిన ప్రత్యేక విభాగం, ఆర్చిడ్ ఏఎంఎస్ (యాంటీమైక్రోబయల్ సొల్యూషన్స్) ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. వినూత్న ఉత్పత్తులు, సమగ్ర మద్దతు కార్యక్రమాలు మరియు డిజిటల్ పరిష్కారాల ద్వారా భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ముప్పును పరిష్కరించడం ఈ వ్యూహాత్మక చర్య లక్ష్యం అని సంస్థ ప్రతినిధి చెప్పారు. వినూత్న ఉత్పత్తి అభివృద్ధి, బలమైన మద్దతు కార్యక్రమాలు మరియు అధునాతన డిజిటల్ పరిష్కారాలను కలిగి ఉన్న సమగ్ర విధానం ద్వారా ఏఎంఆర్ ను ఎదుర్కోవడానికి కంపెనీ ప్రయత్నాలకు ఆర్చిడ్ ఏఎంఎస్ నాయకత్వం వహిస్తుంది.

పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ : రీజనల్ మేనేజర్ తులసినాయుడు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : పాడిరైతులకు హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుందని రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు అన్నారు. మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతు ఆవు మృతి చెందడంతో పాడిరైతు కర్రీ నాగేశ్వరరావుకు రూ. 30,000 చెక్ ను ఆయన మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ అన్ని డెయిరీల కంటే పాలుకు అధిక రేటు చెల్లిస్తు, పాడిరైతుల అభివృద్ధి కోసం హెరిటేజ్ డెయిరీ పాటుపడుతుందన్నారు. పాడిపశువుల కృత్రిమ గర్భధారణకు రూ.50, ఆడ పెయ్యి పుట్టేందుకు 500 రూపాయలకే సేవలందిస్తున్నట్లు తెలిపారు. డెయిరీలో సభ్యత్వం ఉన్న పాడిరైతు ప్రమా దవ శాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, సహజ మరణం అయితే రూ.50,000 అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కూంద్రపు శేషు, గ్రామ సర్పంచ్ ఎస్ శివ బాబునాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ రాము, సూపర్వైజర్ గోవింద్, శ్రీను, అప్పారావు పాడిరైతులు పాల్గొన్నారు.

జనరేషన్ గ్రీన్ ప్రచారంలో ఈ-వేస్ట్ జాగృతి కార్యక్రమం

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు ఒప్పో ఇండియా, నేడు జాతీయ స్థాయిలో ఎలక్ట్రానిక్-వ్యర్థాలపై అవగాహన డ్రైవ్ (ఇ-వేస్ట్)తో 'జనరేషన్ గ్రీన్' క్యాంపెయిన్ రెండవ విడతను ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్‌జాస్ కళాశాలలో ప్రారంభించాయి. దీనితో, ఈ కళాశాల మొదటి 'ఎకో-కాన్షియస్ ఛాంపియన్ ఇన్‌టిట్యూట్'గా నిలిచింది. మొదటి దశలో భాగంగా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు ఒప్పో ఇండియా భారతదేశంలోని కళాశాలల్లో ఇంటర్న్‌షిప్‌లను అందించడం ద్వారా యువతలో హరిత నైపుణ్యాలను ప్రోత్సహించాయి. ఈ ఇంటర్న్‌షిప్‌ల కోసం 1,400 సంస్థల నుంచి 9,000 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 5,000 మంది ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఇప్పుడు అవగాహన సెషన్‌లు, ఇ-సర్వేలు, గ్రీన్ డే వేడుకలు మొదలైన సుస్థిరత కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారు.

ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా సిగ్గు రాలేదా?

స్టీల్ ప్లాంట్ పై మా చిత్తశుద్ధినే శంకిస్తారా.. వైసీపీపై గంటా ఫైర్

విశాలాంధ్ర - సాగర్ నగర్ : ప్రతీ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసే వైసీపీకి ఎన్నికల్లో సౌండ్ లేకుండా రౌండ్ వేసి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా సిగ్గు రాలేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సాగర్ నగర్ లో మంగళవారం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అనేక మంది బలిదానంతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఒక పరిశ్రమగా కంటే తెలుగువారి ఆత్మ గౌరవానికి సంబంధించిన అంశంగానే చూస్తామని, దాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలో ఉండగా రాజీనామాలు చేయడం వల్ల ఉపయోగం ఉండదని చెప్పారని, ఇప్పుడు విపక్షంలో కూర్చున్నాక రాజీనామాల గురించి మాట్లాడడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు ఒకలా మాట్లాడే వైసీపీ నాయకులకు విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. 1999లో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన ఆగడానికి, స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖ వచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని ప్రకటన చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చొరవే కారణమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కోసం టిడిపి ఎమ్మెల్యేగా 2021లో తాను రాజీనామా చేశానని, పార్టీ విశాఖ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు ఆమరణ దీక్ష చేశారని, అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ ప్లాంట్ కు మాంగనీస్ గనుల లీజు గడువు పెంచారని, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడంలో తమ చిత్తశుద్ధికి ఇంతకన్నా ఏం రుజువు కావాలని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న 5 ఏళ్లలో రాష్ట్రంలో ప్రధాన సమస్యల గురించి పట్టించుకోకుండా గాడిదలు కాశారా అని తీవ్ర స్వరంతో నిలదీశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమైన కారణంగానే వీపు విమానం మోత మోగించే తీర్పు ఇచ్చారని తెలిపారు.

కారు దొంగలు అరెస్టు.. రెండు కార్ల స్వాధీనం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : కూర్మన్నపాలెం కారుకు నెలనెలా అద్దె చెల్లిస్తామని మాయమాటలు చెప్పి, మోసాలకు పాల్పడుతున్న భార్యా భర్తలను అరెస్ట్ చేసిన దువ్వాడ పోలీసులు ఇందుకు సంబంధించి డీసీపీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ కూర్మన్నపాలెంకి చెందిన ఫార్మా ఉద్యోగి బుద్దా వీర మణికంత తన ఉద్యోగం చేసుకుంటూ, అదనపు ఆదాయం కొరకు కారును కొని ఖాళీ సమయాలలో కారును త్రిప్పుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కారు ఈఎంఐలు సక్రమంగా కట్టలేక లేక, కారు విక్రయానికి ఓఎల్ఎక్స్ యాప్ ఆన్లైన్లో పెట్టాడు. మల్కాపురానికి చెందిన భార్యాభర్తలు ఎర్రిపల్లి రవీంద్ర, రూపాశ్రీలు బుద్దా వీరమణి కంఠను కలసి కారు అమ్మటం ఎందుకు, మాకు కారు ఇస్తే నెలకు రూ.25 వేలు అద్దె ఇస్తామని, మేము కారును త్రిప్పుతామని నమ్మబలికి కారును తీసుకొని ఒక నెల రూ.25 వేలు అద్దెను వీరమణి కంఠకు ఇచ్చారు. రెండే నెల నుండి ఫోన్ లిఫ్ట్ చేయటం మానేశారు. వారి ఇం టికి వెళితే తాళం వేసి ఉంది. నెలకు ఇవ్వాల్సిన డబ్బును కూడా ఇవ్వకపోగా, మాది సొంత ఇల్లు. మాకు ఆఫీసు ఉంది అని తియ్యని మాటలు చెప్పారే గానీ, వాయిదాలు చెల్లించటం లేదు. ఆ కారు ఎక్కడ ఉందో అని జీపిఎస్ ద్వారా విచారించగా, అనకాపల్లి జిల్లా కాకరాపల్లి గ్రామంలో కారు ఉందని తెలిసి వెళ్లి,వాకబు చేయగా, ఆ ఐరిలో ఉన్న ఓ ఫైనాన్స్ వ్యాపారి వద్ద కారును తాకట్టు పెట్టి రెండున్నర లక్షలు తీసుకొని ఉడాయించారు దీంతో మోసపోయామని నిర్ణయానికి వచ్చిన వీర మణికంత ఈ నెల 16న దువ్వాడ పోలీస్ స్టేషన్లో కారు కనిపించటం లేదని ఫిర్యాదు. దర్యాప్తు చేపట్టిన దువ్వాడ పోలీసులు సోమవారం రవీంద్ర,రూపాశ్రీలను అదుపు లోనికి తీసుకొని ఆరెస్టు చేసి,రిమాండ్కు తరలించారు. ఇదే తరహాలో కంచర పాలెం స్టేషన్ పరిధిలో రెండు కార్లను, గాజువాక పరిధిలో ఓ కారును ఇలానే తస్కరించి మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. దువ్వాడ సిఐ కామేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 27 నుంచి అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలో అత్యంతగా ఎదురుచూస్తున్న పండగ, 'అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (ఏజిఐఎఫ్), సెప్టెంబర్ 27 2024 నుండి ప్రారంభమవుతుంది. ప్రైమ్ సభ్యులకు ఇది 24 గంటల ముందుగా అందుబాటులో ఉంటుంది. కస్టమర్లు విస్తృత శ్రేణి ఉత్పత్తుల ఎంపికపై భారతదేశపు ప్రాధాన్యతనివ్వబడిన రియు నమ్మకమైన ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశంపై వేగవంతమైన మరియు నమ్మకమైన సౌకర్యంతో ఆకర్షణీయమైన డీల్స్‌ను గొప్ప విలువకు ఆనందించవచ్చునని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షులు సౌరభ్ శ్రీవాస్తవ అన్నారు. ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 కస్టమర్లకు విస్తృత శ్రేణి ఎంపిక, సరికొత్త ఉత్పత్తి విడుదలలు, గొప్ప డీల్స్, సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం, వేగవంతమైన మరియు నమ్మకమైన డెలివరీలు, సులభమైన సరళమైన చెల్లింపు ఆప్షన్స్‌ను అందిస్తుందన్నారు.

రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్‌గా నియమితులైన కొప్పల రమేష్

విశాలాంధ్ర - తగరపువలస : అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్‌గా ఉత్తరాంధ్ర నాయకులు కొప్పల రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి పద్మశాలి సమావేశంలో అఖిల భారత సంఘం సెక్రటరీ వడ్డే నరసింహులు, రాష్ట్ర కన్వీనర్ %+ఎ% నాగేశ్వరావు , యూత్ ప్రెసిడెంట్ బల్ల పరమేష్ ,పద్మశాలి సంఘీయులు, కో కన్వీనర్ గా నియమించిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, జనరల్ సెక్రటరీలు గెడ్డం జగన్నాథం, వానపల్లి వెంకటరావు, స్టేట్ కన్వీనర్ నాగేశ్వరావు లకు కొప్పల రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

ఘనంగా శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం : ప్రతి విద్యార్థి జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాధించాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను గురువులు వద్ద నుంచి అభ్యసించాలని అప్పుడే బావి భారత పౌరులుగా దేశ భవిష్యత్తును మార్చే సత్తా విద్యార్థులకు ఉందని భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు తెలిపారు .మండలంలోని బంటుపల్లి వారి కల్లాలు రోడ్డులో ఉన్న శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు .కళాశాల కరస్పాండెంట్ తోమురోతు. పైడినాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకములైన శిక్షణను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి .ఈశ్వరరావుప్రిన్సిపాల్ మీసాల అప్పలరాజు, ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బి ముత్యాల నాయుడు, తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, అనందపురం ఎంపీటీసీ బంటుబిల్లి అప్పలస్వామి, రెడ్డి బాబు, మజ్జి రమేష్ నాయుడు, సత్యం మాస్టర్, ఉపాధ్యాయులు తాత్రాజు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహిస్తూ నవంబర్ 24న విశాఖలో హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్

పోస్టర్ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సాహించే ఉద్దేశ్యంతో నిర్వహించే హ్యాకథాన్' కార్యక్రమం నవంబర్ 24వ తేదీన ఆంధ్రాయూనివర్సిటీ వేదికగా జరుగు తుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఎ-హబ్ ఈపీడీసీఎల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే 13వ ఎడిషన్ హ్యాక్ ఏపీ హ్యాకథాన్' వేడుక ఆవిష్కరణల ప్రక్రియలో సవాళ్లను ఎదుర్కొని పరిష్కారాలను ప్రదర్శించే ఆవిష్కర్తలకు కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లో నిర్వాహకులతో కలిసి కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్ను మంగళవారం సాయంత్రం

ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ వివరాలను వెల్లడిం చారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని సమస్యలకు పరిష్కారాలను ఆవిష్కరించే స్టార్ట్ అప్ సంస్థలను హ్యాకథాన్ లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈవెంట్లో పాల్గొనే స్టార్ట్ అప్ సంస్థలకు అద్భుతమైన అవకాశాలను అందించడంతో పాటు, వారి ఆలోచనలు, పరిష్కారాలకు రూ6 లక్షల విలువ గల బహుమతులురి అందచేస్తామని వెల్లడించారు. స్టార్ట్ అప్ సంస్థలతో పాటు విద్యార్థులు, వ్యవస్థాపకులు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సహా ఈవెంట్లో పాల్గొనవచ్చని వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, సమస్యలకు పరిష్కారాన్ని చూపుతూ హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్ కార్యక్రమం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము లేదని, యువత ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను ప్రదర్శించడానికి, భావ సారూప్యత కలిగిన సహచరులతో కలిసి పని చేయడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా సీఎండీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ డి. చంద్రం, కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ డి.చంద్రం, సీజీఎం బి.రామచంద్ర ప్రసాద్, ఎ-హబ్ (ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్) సీఈఓ రవి ఈశ్వరప్పు, ఏపీ ట్రాన్స్‌కో రిటైర్డ్ సీఈ జి.భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ మోడీ ధ్యేయం : ఆర్డీఓ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - పద్మనాభం : శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చ రల్ యూత్ అసోసియేషన్, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల శాఖ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పద్మనాభం మండలంలోని స్థానిక కస్తూరిబా బాలికల హాస్టల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని " వికసిత్ భారత్ " ధ్యేయంగా దేశాన్ని ముందుకు నడిపిస్తు న్నారని పేర్కొన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 33 శాతం రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చి మహిళలకు వరాన్ని అందించిన మహోన్నత వ్యక్తి ఆయన పేర్కొన్నారు. ప్రతి బాలిక అన్ని రంగాలలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో విజయం సాధించాలని సూ చించారు. దేశ, సామాజిక అభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అని ఆర్డీవో పేర్కొన్నారు. సునీత విలియమ్స్ అనే యువతి మూడోసారి అంతరిక్ష యానంలో ప్రవేశించడం మహిళల ఖ్యాతికి అద్దం పడుతుందని ఆర్డీవో భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానికి, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్డీవో నివాళులు అర్పిం చారు. నరేంద్ర మోడీ 75వ సందర్భంగా కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల తాసిల్దార్ ఎం ఆనంద కుమార్, ఉప తాసిల్దార్ శ్రవణ్ నీయోగి, ఆర్ఐ, కోటేశ్వరరావు, నారాయణ రాజుపేట సర్పంచ్ శ్రీ ఎం సూర్యనారాయణ,

మజ్జి పేట ఎంపీటీసీ శ్రీ శ్రీనివాస్, రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత మరియు భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, మండల బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు, మండల యువ మోర్చా అధ్యక్షులు హంస మహేష్, బిజెపి జిల్లా ట్రేడర్స్ సెల్ కో కన్వీనర్ గోవింద్, సారిక మహేష్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ లిల్లీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం : మండలం లోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నులిపురుగులు నివారించే అల్బెండెజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలలు , అంగన్వాడి కేంద్రాల్లో16610 మంది చిన్నారులు, విద్యార్థులను గుర్తించగా వారిలో 15681 మందికి మంగళవారం మాత్రలు వేసేరు. స్కూల్ కి రానీ వారికి ఈ నెల 25 వ తేదీన జరిగే మా అప్ కార్యక్రమంలో పంపిణీ చేస్తారు. అన్ని పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది చేతి శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలుచోట్ల ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, డిసిహెచ్, అధికారులకు సమ్మె నోటిస్‌లు అందచేసిన వైద్య ఒప్పంద కార్మికులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో 4 ప్రభుత్వం సామాజిక ఆరోగ్య ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన తో ఫలితం లేక పోవడం వలన గత్యంతరం లేని పరిస్థితి లలో సమ్మె తప్పదని కార్మికులు తెలిపారు .మంగళవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాలగోవిందా ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ కార్యాలయంజిల్లా ఆసుపత్రి ల సమన్వయ అధికారి (డి సి హెచ్)శంకర్ ప్రసాద్ సమ్మె నోటీసులు అందచేశారు ఈ సందర్భంగా పడాలగోవిందా మాట్లాడుతూ కార్మికులు 17రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతున్న అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవరించడం తగదు అన్నారు.కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని ,సంవత్సరానికి 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు సమస్యలను సంబందించిన అధికారులు 29లోగా జోక్యం చేసుకొని పరిష్కారం చేసి 30నుంచి జరిగే విధుల బహిష్కరణ కార్యక్రమం నివారించగలరని కోరారు.కార్యక్రమం లో నమ్మి లక్ష్మి, భవాని,శ్రావణి, కమలమ్మ శ్రీనివాస్ రావు,లక్ష్మి తో పాటుజిల్లాలో 4 ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పీఎం పాలేం : ఘనంగా శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. ముఖ్య అతిథులుగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు,విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొన్నారు. భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు పిల్ల వెంకట్రావు,5,6,7,8 వార్డుల టిడిపి అధ్యక్షులు నాగోతి వెంకటసత్యనారాయణ, దాసర శ్రీను, శెట్టిపల్లి గోపి, ఈగల రవికుమార్, కొండపు రాజు, గరే గురునాథ్,గీత, నూకరాజు, చక్రపాణి, సూర్యనారాయణ, విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు పార్వతీశం, కర్మోజి గోవిందరావు, కొత్తల శ్రీను, సతీష్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - అనందపురం : భారత ప్రభుత్వం ఆదేశాలతో స్వభావ్ స్వచ్ఛత , సంస్కార్ స్వచ్ఛత, స్వచ్ఛత హి సేవ 2024 కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం మంగళవారం మండలంలో శొంఠీ యాము పరిధిలో నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు అక్టోబర్ 2 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిర్మూలన, పరిసరాల శుభ్రత ,పచ్చదనం లో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియ చేపట్టారు.

ప్రధాని మంత్రి జన్మదిన వేడుక

విశాలాంధ్ర - తగరపువలస : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా జివిఎంసి 3వ వార్డు భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో భీమిలి పి హెచ్ సి లో వున్న పేషెంట్స్ కు, పేషెంట్స్ తో వున్నవారికి బ్రెడ్, పండ్లు పంచడం జరిగింది. బిజెపి నాయకులు పేషెంట్స్ యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, బిజెపి నాయకులు పోలుబోతు విజయ, జొన్నలగడ్డ సాయి ప్రవీణ్, ఆకుల భవానీ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలం లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 19 ఏళ్ల లోపు గల బాలి బాలికలకు ఈ కార్యక్రమం 6 నెలలకు ఒకసారి జరుగు తుంది, పిల్లల్లో రక్తహీనత ను పోగొడు తుంది, పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ముఖ్య పాత్ర వహిస్తుంది, వడ్డాది పరిధిలో ఉన్న లోపూడి-2 అంగన్వాడి కేంద్రాన్ని మోషేష్, కేంద్రాన్ని సందర్శించారు, ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హేమశ్రీ, ప్రభావతి, ఆశ వర్కర్లు, కుమారి, రోషిమీరే, జ్యోతి, హెల్పర్, సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

వైభవంగా కుంకుమ పూజా

విశాలాంధ్ర - తగరపువలస : భీమునిపట్నం 3 వార్డ్ కృష్ణ కాలనీ యందు శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా మంగళవారం నాడు కె సి బాయ్స్ వారి ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కుంకుమ పూజా కార్యక్రమం యందు టీ.డి.పి రాష్ట్ర కార్యదర్శి మరియు భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు పాల్గొనటం జరిగింది. గంటా నూక రాజు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలు అందరి మీద ఉండాలని, అందరు సుఖసంతోషాలతో ఉండాలని అని తెలిపారు.

చెరువుల అభివృద్ధికి వ్యయ అంచనాలను రూపొందించాలి : అధికారులతో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని సహజ తాగునీటి వనరుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, వాటికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని, ఇటీవల చేపట్టిన సర్వేలో గుర్తించిన చెరువుల అభివృద్ధికి సంబం ధించి వ్యయ అంచనాలను రూపా ందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివిధ విభాగాలను ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సూచించారు. సహజ తాగునీటి వనరుల సంరక్షణలో, వాటి నిర్వహణలో సమీప నివాసితులను, రైతులను భాగస్వామ్యం చేయాలని హితవు పలికారు. జిల్లాలోని తాగునీటి వనరుల సంరక్షణ, ఇతర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. జల వనరుల పునరుద్ధరణ,

సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలోని సహజ సిద్ధ తాగునీటి వన రులను, మూల కేంద్రాలను, సరిహద్దులను గుర్తిస్తూ రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సంయుక్తంగా రీ సర్వే చేసిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన అక్టోబర్ 05 నాటికి సాంకేతిక సిబ్బంది, క్లస్టర్ అధికారుల సహాయంతో వ్యయ అంచనాలను రూపొం దించాలని నిర్దేశించారు. చిన్నచిన్న ఏరులు, కాలువలు, వాగులు, గెడ్డలు, చెరువులు, ధారలను గుర్తించాలని సూచించారు. భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు అనుగుణంగా ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని, వనరులను కాపాడుకునేందుకు అన్ని విభాగాల అధికారులు బాధ్యతాయుతమైన కృషి చేయాలని పేర్కొన్నారు. పూడికలు తీయించాలని, కాలువలను శుభ్రం చేయించాలని, స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ వాటిని సంరక్షించాలని చెప్పారు. స్థానిక ప్రజల భాగ స్వామ్యం తీసుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీటి కొరత లేకుండా, ముంపు సమస్యలు తలెత్తకుండా కాలువలు, చెరువుల శు భ్రతకు, పూడిక తీతకు చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో తాగునీటి వనరులను పెంపొం దించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొం దించుకొని చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యయ అంచనాలను రూపొందించిన తర్వాత అవసరం అయితే సి.ఎస్.ఆర్. నిధులను ఉపయోగించి చెరువులను, కాలువలను పునరుద్ధ రించేందుకు చర్యలు తీసుకుందామని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రత్యేక కార్యాచరణతో అన్ని విభాగాల అధికారులు ముందుకెళ్లాలని, సహజ తాగునీటి వనరులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమించాలని సూచించారు. రీ సర్వేలో భాగంగా కాపులుప్పాడ క్లస్టర్లో 8 ఎకరాలు, రామాపురం క్లస్టర్ లో మెహాద్రి గెడ్డలో తాత్కాలిక ఆక్రమణలు చోటు చేసుకున్నాయని వెల్లడించారు. అలాగే నరవలో 11.99 ఎకరాలు, వెంకటాపురంలో 1.5 ఎకరాలు, గాజువాకలో అర సెంటు స్థలం ఆక్రమణకు గురైనట్లు వివరించారు. అందులో కొంత మేర మతపరమైన కట్టడాలు, ఇతరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. చెరువుల అభివృద్ధిలో భాగంగా కాపులుప్పాడ క్లస్టర్ పరిధిలో రెండు చెరువులను పైలట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. క్లస్టర్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. సమావేశంలో యుసిడి, డి.ఆర్.డి.ఎ., జీవీఎంసీ, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులు, వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో వ్యక్తి హత్య

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : పాత గొడవల కారణంగా ఓ వ్యక్తి దారుణ హత్య కు గురైన ఘటన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నగరానికి చెందిన భరణిక రాము(35) అనే వ్యక్తిని సినిమా తరహాలో వేటాడి వెంటాడి హతమార్చిన నిందితులు ,గత రౌడీ షీటర్ ఖాసీం హత్య తరహాలో జరిగిన ఈ ఘటనలో మృతుడు శరీరం పై 18 కత్తి పోట్లు కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తుంది, వినాయకుడు ఉరిగింపులో పక్కా ప్రణాళికతో పాతకక్షలు అక్రమ సంబంధం నేపద్యంలో హత్య చేసినట్లు సమాచారం, మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసి 94 వ వార్డు వేపగుంట నాలుగు రోడ్ల కూడలిలో శ్రీ మధ్య విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో కలిసి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దీపం, ధూపం వెలిగించి నైవేద్యం సమర్పించి పూజలు జరిపారు. అనంతరం కమిటీ సభ్యులు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మహత్యాన్ని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.